"అమ్మొచ్చిందా?"—అంటూ గుమ్మంలో అడుగు పెట్టానే అడిగాడు ఆనంద్ ఆరింటికి ఆఫీసునుంచి తిరిగివస్తూ।

"అరె, అప్పుడే మీకెలా తెలిసింది! ఆఫీసుకు ఉత్తరం వచ్చిందా?" అంటూ ఎదురు ప్రశ్న వేసింది ఆతని భార్యామణి అరవింద।

లేదు"

"అది సంగతి" అంటూ దగ్గరగా లాక్కోబోయాడు అరవిందను ఆనందాతిశయంతో.

"ఉష్! అత్తగారు...." అంటూ ఒడుపుగా ఆయనిగారి బంధం నుంచి తప్పుకుంటూ వంటింట్లోకి జారుకుంది అరవింద నేర్పుగా.

అప్పుడే బాత్రూంలోంచి స్నానముగించుకొని వస్తున్న సత్యవతమ్మగారికంట ఈ మృదు

# ప్రేతాత్మ

## సోమంచి రామం

మధుర శృంగార ఘట్టం పడనే పడింది! ఆ సంగతి గ్రహించిన ఆనంద్ సిగ్గుపడిపోతూ, ఖంగుతిని, ఖంగారుపడిపోయి తడబడిపోయి "అప్పుడే వచ్చేశావామ్మా" అన్నాడు

అప్పుడే రావటమేమిటండీ అయినా అదేం ప్రశ్న? మతిపోయిందా ఏం? ఎప్పొచ్చావమ్మా అని అడగబోయి అలా అడిగారా?" అంటూ మధ్యలో కల్పించుకుని అందంగా అతని తొట్రుపాటుని కప్పిపుచ్చింది అరవింద।

"అదే.... అదే.... మరే!.... మరే!.... ఎప్పొచ్చావమ్మా? ఉత్తరమ్మొక్కటయినా రాయలేదేం? బస్సుస్టాండుకొచ్చేవాడ్నిగా।" అన్నాడు అరవిందకేసి ఓరకంట చూస్తున్నట్టు తల్లికి తెలియనీయకుండా జాగ్రత్త పడుతూ।

"ఆ .... బస్సుస్టాండు నుంచి తెలిసిన దారేగా। ఒక్కత్తేను రాలేకపోతానా అని" అంది తల్లి!

"అయితే మాత్రం! ఆఫీసుకు బస్సుస్టాండు దగ్గరేగా। ఉత్తరం రాస్తే వచ్చి కలుసుకునే వాడ్ని-సర్లే! తమ్ముడి దగ్గర్నుంచేనా రావటం?"

"మరే! ఏమిటో ఓసారి నిన్నూ, కోడల్ని చూడాలనిపించింది ఒక్కసారి చూసి పోదామని ..."

"చూసి వెళ్ళడమేమిటత్తయ్యా! ఇక్కడే ఉండండని ఎన్నిసార్లు చెప్పినా మీరు ఎప్పటికప్పుడు దాటేస్తున్నారు" అందుకుంది అరవింద।

"మరయితే ఎలా తెలిసింది?"

"అదే మన గొప్పతనం"

"ఎలా తెలిసిందో చెప్పండి".

"అహ! చెప్పను...."

"అబ్బ! చెప్పండి!"

"చెప్పనంటే చెప్పను"

"అయితే పోనీలేండి! దాచుకోండి మీ గొప్పతనం!" అంటూ బుంగమూతితో అందంగా అలక వహించి లోపలికి పోబోయింది అరవింద!

"అయితే చెప్పేస్తున్నా సత్యభామా దేవిగారూ! వినండి అవిగో ఆ గుమ్మం దగ్గరున్న పాదరక్షలే అమ్మగారి ఆగమనాన్ని సూచిస్తూ సాక్ష్యాధారంగ అక్కడ నిలబడ్డాయి అందుకని"

"చెప్పులెక్కడన్నా నిలబడతాయేమిటి! అయినా మీరు భలే తెలివైనవారండి!"

"ఆ! నీకు మల్లేనే"

"అంటే"

"అంటే.... నేనుకూడా నీకుమల్లే వాడుతూన్నాగా"

"పొద్దున్నా రాత్రీ"

"ఉంటానేమ్మా! మీ దగరుండక ఎక్కడికి పోతాను? అందర్నీ తలో సారన్నా చూడాలనిపిస్తుందిగా మరి" అంది సత్యవతమ్మగారు।

"అదిసరేగానమ్మా! తమ్ముడు, పిల్లలు అంతా కులాసాయేనా" అన్నాడు ఆనంద్.

"ఆ! అంతా కులాసాయే! చిన్నిగాడికిప్పుడిప్పుడే మాటలొస్తున్నాయి"

"నీళ్ళు పెట్టాను ముందు స్నానం చేసేసి రండి మళ్ళీ నీళ్ళు పట్టి అట్టేపెట్టాలి!" అంటూ హుకుం జారీ చేసింది అరవింద

"పెద్దదేం చదువుతోంది?" అన్నాడు ఆనంద్।

"మొన్నే అప్పర్ కేజీలోకి వేశారు"

"మిమ్మల్నే స్నానం..."

"అబ్బా వస్తున్నానుండవే"

"ముందు స్నానం చేసి రారా! మళ్ళీ పంపులు కట్టేస్తారేమో" అంది సత్యవతమ్మగారు

"సరే అయితేవస్తున్నా" అంటూ బాత్రూంలోకి దారితీశాడు ఆనంద్

ఈలోగా ఇంటిముందు ఖాళీస్థలంలో మడతమంచం వేసింది అరవింద సత్యవతమ్మగారు మంచంమీద కూర్చుని పేపరు చూడసాగింది

"తువ్వాలేదీ?" అంటూ అరిచాడు ఆనంద్


"అబ్బబ్బ అంతా మతిమరపే" అంటూ టవలు పుచ్చుకుని బాత్రూం దగ్గరకెళ్ళింది అరవింద బాత్రూం తలుపు తీసినట్టే తీసి గభుక్కున అరవిందను లోపలికి లాక్కుంటూ "మతిమరుపు కాదుదేవీ మైమరపు నీ అదృష్టం చూసి ..." అంటూ ఆతడి ఒంటితోనే అక్కున చేర్చుకుని అరవింద ముఖాన్ని.... "ఛీ పాడు అవతల అత్తయ్య ఉన్నారని కూడా లేదు.

ఆ కుర్రాడేమీ చెప్పలేదు చెప్పలేదంటే ఏదో చెప్పకూడని తప్పుచేశాడన్నమాట! అంతకన్నా ఇంకేమవుతుంది దొంగతనంకన్నా చేసినతప్పు ఏముంటుంది! అయినా రామశర్మగారింట్లో ఏం పోయిందో తెలుసుకోవటం అయినా అవసరం అనుకొంటూ ఆయన ఇల్లు తలుపుకొట్టాం

అంతకంతకూ మరీ చిన్న పిల్లాడై పోతు న్నారు" అంటూ చిరుకోపంతో పెదాలు తుడుచుకుంటూ బాత్రూంలోంచి బైటపడింది.

స్టౌమీద మరుగుతున్న పాలు దింపి కాఫీ కలిపి, ఓ కప్పులో పోసి అత్తగారికిచ్చింది. ఆనంద్ కోసమని ఫిల్టర్‌లో డికాక్షన్ మరి కొంచెం మరొక కప్పులో పోసి, అందులో పాలుచేర్చి సిద్ధం చేయసాగింది అరవింద వంటింట్లో

"చాకిరి చేసే అత్త గల కోడలు ఉత్తము రాలు ఓలమ్మో" అంటూ సన్నగా రాగంతీస్తూ వెనకాలే చతికిల పడ్డాడు ఆనంద్! ఎప్పుడొ చ్చాడో ఏమీ గమనించని అరవింద ఉలిక్కి పడింది



"అబ్బ ఏమిటండీ! ఝడుసుకున్నాను" అంది వీపు చరుచుకుంటూ

"అయ్యో! అల్లాగా అయితే అల్లాకాదు.... నేను చరుస్తాను" అంటూ దగ్గరకు రాబోతున్న ఆనంద్ చేతికి కాఫీ కప్పు అందించేసింది.

"అ తగారువింటే యేమన్నా అనుకోరూ "

"ఏమనుకుంటుంది? ఎప్పుడూ మామూ లేగా! ఆవిడ వచ్చిందంటే నీకిక రెస్టే."

"మరీ చెప్తారండి కబుర్లు!.... నేనేమన్నా ఆవిడ్ని చెయ్యమంటున్నానా! నామడి ఆవి

డకు పనికిరాదాయె మరి।"

"మనమడి-అను-"

"ఆ:-మీ మడి సంగతే చెప్పాలీ మడి విషయంలో మీకన్నా నేనెన్నోరెట్లు మెరుగు"

"ఏరా। అబ్బాయ్ .... పెద్దక్కయ్యదగ్గర్నుంచి ఉత్తరాలేమైనా వస్తున్నాయా నీకు?" అంటూ తల్లి పిలవడంతో తల్లికొడుకుల సంభాషణ అక్కడితో ఆగిపోయింది।

"ఈమధ్య రావటంలేదమ్మా: ఆస్ట్రేలియా చేరుకున్నాక ఓ నెల్లాళ్ళకు ఓ ఉత్తరం రాశారు దానికి సమాధానం రాశాను మళ్ళీ జవాబులేదు" అన్నాడు ఆనంద్।


ఆతర్వాత ఆతల్లీ కొడుకులు ఏవో ఆకబుర్లు యీకబురు చెప్పుకుంటూ ఓ రెండు గంటలు గడిపేశారు ఈలోగా అరవింద వంట పూర్తిచేసి అత్తగార్కి ఫలహారం తీసికొచ్చి యిచ్చింద ఆనంద్ లోపలికొస్తూ

"ఆరి ప్రేమతోచేసే కోడలుగల అత్త గుణవంతురాలు ... ఓలమ్మో ...." అంటూ నెమ్మదిగా అందుకున్నాడు.

"ఏం ఎద్దేవా చేస్తారుకాని... ముందు భోజనానికి రండి। త్వరగా వంటిల్లు సర్దుకుని—"

"అవునవును.. ఆతర్వాత పవ్వళింపుసేవకు సిద్ధంకావాలికదూ।"

"ఏమిటీ, ఊరుకుంటు ఉే మరీ ఆగడమెక్కువవుతోందే అబ్బాయిగార్కి। పవ్వళింపు సేవాలేదు। పట్టెమంచం సేవాలేదు। ముందిక్కడ్నుంచి లేస్తారా, లేక.... అత్తయ్యా" అంటూ కొంచెం గట్టిగా పిలవబోయిన అరవిందనోటిని అరచేత్తో మూస్తూ "అమ్మా। తలీ। దేవీ। మీ ఆజ్ఞానుబద్ధుడను-పరమబుద్ధుడను ..పదా।" అన్నట్లు చూశాడు ఆనంద్।




ఆ। అలా దారికిరండి ఆనంద్ మంచి బాలుడు...." అంటూ అన్నం వడ్డించింది।

ఇంకేం పేచీపెట్టకుండ భోజనాలు ముగించి ఆనాటి కార్యక్రమానికో ఫుల్‌స్టాప్ పెట్టేస్తూ నిద్రలోకి జారిపోయారు ఆ దంపతులు।

* * *


ఉదయం తొమ్మిది కా డంతోనే ఆఫీసుకు బయలుదేరడానికి హడావిడి పడుతున్న ఆనంద్‌ను చూడగానే సత్యవతమ్మగార్కి మనస్సంతా అదోలా అయిపోయింది.

పిచ్చసన్నాసి। అంతా వాళ్ళనాన్నగారి పోలికే। అందరికన్న ముందే ఆఫీసుకెళ్ళాలిగాబోలు। ఆయనా అంతే। పదిగంటలకు బడి అయినా తొమ్మిదింటికే పీటవాల్చుక్కూర్చునేవారు। ఎంత వంటయితే అంతే।" అనుకుంటూ ముప్పైయేళ్ళ క్రిత లోకి జారుకుంది।

"అత్తయ్యా। కంచం పెటమంటారా? ఆయన...."అంటూ ఆగిపోయింది అరవింద।

"పెటమ్మా। చారు పొంగాలి యింకా। అంతే। ఎంతసేపూ.. కూరా అన్నం తినేలోపునే పొంగిపోతుంది...." అంటూ స్టౌమీద కూరగిన్నె దింపి చారుగిన్నె పెట్టింది సత్యవతమ్మగారు

అమ్మచేతివంట చాల కాలానికి మళ్ళీ తినగలగడంతో ఆనంద్‌కు ఆనందంగానే ఉంది। అమ్మ అలవాటుప్రకారం కందిపప్పు ప్రతి రోజూ చేస్తుంది। పప్పు కలుపుకుని-మాగాయ నల్చుకుని తినసాగాడు సత్యవతమ్మగారి కళ్ళు చెమర్చాయి. అంతా ఆయనపోలికే। ఆయనా అంతే। ముందు పప్పు। ఆతర్వాత। ఆనంద్ మాగాయ కలుపుకుని కూరముక్కలు మాటు


లేటు?

ఆలస్యంగా ఆఫీసుకు వచ్చాడు అవతారం

"ఎందుకింత ఆలస్యం అయింది?" కేకలేశాడు ఆఫీసర్ ముకుందం.

"దిగవలసిన స్టాపు మర్చిపోయాను నిద్రపట్టేసిందండి...." చెప్పాడు అవతారం

"ఆఫీసుకు రాకముందే అంత అవసరం ఏమిటయ్యా। ఇంకెప్పుడూ అలా చెయ్యకు...." అన్నాడు ఆఫీసరు ముకుందం.

—ఆనీ

పెట్టుకుని తినసాగాడు। ఇంతలో చారు పోసుకొని-ఓ చెమ్చాడు నెయ్యి వేసికొన్నాడు ఇది ఆయన ప్రత్యేకపు అలవాటు వీడొకడికే వచ్చిందన్నమాట అనుకుంది సత్యవతమ్మగారు ఆదరాబాదరాగా తిండి ముగించిన కొడుకులో అణువణువునా తన భర్తపోలికలే కన్పించసాగాయి సత వతమ్మగార్కి।

"అరూ యివాళ అబ్బాయికి అమ్మాయికి డ్రాఫులు కట్టేస్తున్నా ... అన్నాడు ఆనంద్ ఆఫీసుకు బయలుదేరుతూ

"అంతతొం దెందుకండీ అబ్బాయిదగ్గర్నుంచి ఉత్తరం యింకా రాలేదుగా ...." అంది అరవింద।

"ఉత్తరం వచ్చేదాక ఆగాలా ఏమిటి? పంపేదేదో ముందే పంపేస్తే వాడికీ కొంచెం హుషారుగా ఉంటుంది...." అంటూ ఆఫీసు కెళ్ళిపోయాడు

ఆ మధ్యాహ్నం భోజనాలయ్యాక సత్యవతమ్మగారు ముందుగదిలో ఫ్యానుక్రింద మంచంమీద నడుం వాల్చింది। ఆఫీసుకెడుతూ ఆనంద్ అన్న మాటలు గుర్తొచ్చాయి. ఆనంద్‌కు యిద్దరే సంతానం మగబిడ్డ యింజనీరు చదువుతున్నాడు. రెండోది ఆడపిల్ల డాక్టరీ కోర్సులో చేరింది. తనబిడ్డదగ్గర్నుంచి ఉత్తరం రాకపోయినా ముందుగా డబ్బు పంపుతానంటున్నాడు ఆనంద్: మరి తన భర్తేంచేశారు, ఏం చేయగలిగారు, మనస్సు గతంలోకి మరొక్కసారి తొంగిచూచింది। అప్పట్లో యీ ఆనందే డబ్బుకోసం ఉత్తరం రాసినా పంపలేకపోతూండేవారు। ప్రతినెలా

యాభై రూపాయలు పంపడానికే గగనమయిపోయేది. మరి యిప్పుడో—తన పెద్ద ఆనంద్- అతని బిడ్డలిద్దరికి ఒకేసారి ఒక్కొక్కరికి నెలకు రెండేసివందలు చొ॥న పంపుతున్నాడని చెప్పింది అరవింద। అవును! తనబిడ్డలేం తెలివితక్కువవారుకారు! అంతా అంతో యింతో చురుకైనవారే! అందులో మా ముఖ్యంగా ఆనంద్..చాల మంచిమార్కులతో పాసవుతున్నా యింజనీరింగు చదివించలేక ఆఖరికి బి ఏలో చేర్పించారు అందుక్కారణం ఒక్కటే అప్పటికే ఆనంద్ తర్వాత ఆరుగురు పిల్లలుండడమే! అందరికి సరైన బట్టలు సర్దేటప్పటికే కష్టమయిపోయేది! అందుచేత అందరికి అంతంత మాత్రం చదువులేచెప్పించి ఆడపిల్లలందరికీ ఏదో తగుపాటి సంబంధాలు చూసి ఆయన బాధ్యతలు తీర్చుకుని ఆయన వెళ్ళిపోయారు పిల్లల అదృష్టమో లేక తన అదృష్టమో—అంతా తిండికి గుడ్డకు లోటు లేకుండ ఏదో ఎవరి బ్రతుకులు వాళ్ళు హాయిగా బ్రతుకుతున్నారు తనకేం దిగులేము. ఆనాడే కనక తాము కళ్ళుతెరచివుంటే తనబిడ్డల్లో యింజనీరు డాక్టర్లు అయే అవకాశం కలిగించుకుని ఉండేవారుకాదా! అనుకుంటూ ఆలోచిస్తూనే పడుకుంది సత్యవతమ్మగారు.

* * *

"ఈ ఉత్తరం కాస్త పోస్టులో పడెయ్యా బాబూ!" అంటూ ఓరోజు పొద్దున్న ఆఫీసుకెడుతున్న ఆనంద్ కు ఓ కవరిచ్చింది సత్యవతమ్మగారు।

"ఇలా తేమ్మా!" అంటూ తీసికొని అడ్రసు చూశాడు ఆనంద్।

"ఏమ్మా! చెల్లెలుమీద ప్పుడే మనసు పోయిందా! అక్కడికి వస్తానని రాశావా ఏమిటి? అన్నాడు ఆనంద్।

"లేదురా, దానిఆరోగ్యం ఎలాఉందోనని ఈమధ్య దాని కబుర్లేం తెలియలేదు. ఆమధ్య మళ్ళా ఒంట్లో నలతగా ఉంటోందని రాసింది మరి...."

"ఏమైనాసరే! మీరు యిక్కడినుంచి యిప్పుడప్పుడే వెళ్ళటానికి వీల్లేదత్తయ్యా...." అంది అరవింద।

"అవునుమరి! నీపుణ్యమా అంటూ వంట పని తప్పిందిగా—అందుకే నీకోడలు కొంచెం ఒళ్ళు చేస్తున్నట్టుందికదమ్మా!" అన్నాడు నవ్వుతూ।

"చాల్లేరా! నీ వేళాకోళం నువ్వూనూ! వంటొక్కటి నేచేస్తే సరిపోయిందా! మిగతా పనంతా అది చేసికోవటంలేదూ!" అంటూ కోడల్ని వెనుకేసుకొచ్చింది సత్యవతమ్మగారు।


"అంతేలేమ్మా! ముందొచ్చిన చెవులకన్నా వెనకొచ్చిన కొమ్ములు వాడి-అన్న సామెత ఊరికే రాలేదు. మీబోటి అత్తాకోడళ్ళను చూసే వచ్చింది" అంటూ సైకిలెక్కి ఆఫీసుకు వెళ్ళిపోయాడు ఆనంద్।

* * *

"నేనుచెప్పేది వింటారా కాస్త!" అంది అరవింద

"అబ్బ! గట్టిగా మాటాడకే! అమ్మ లేస్తుంది. నెమ్మదిగాచెప్పు" అన్నాడు ఆనంద్

సత్యవతమ్మగార్కి సరిగ్గా ఆ సమయానికే మెలకువ వచ్చింది బాత్రూంకెళ్ళాల్సి రావడంతో లేచి తలుపు తీయబోయింది ఇంతలో గదిలోంచి కొడుకుకోడళ్ళ మాటలు వినబడ్డాయి కిటికీలోంచి దీపంకాంతి కనబడుతూనే ఉంది! తలుపు ఓరవాకిలిగా వేసిఉంది. ఆనంద్ మంచం మధ్యనకూర్చున్నాడు పక్కమంచం మీద అరవిందకూర్చుంది!— అర్ధరాత్రి అబ్బాయి యిలా మంచంనడుమెక్కి యెందుకూర్చున్నాడబ్బా—అనుకుంది సత్యవతమ్మగారు ఆయనా యిలాగే-అప్పుడప్పుడు-ఆర్ధికబాధలు యెక్కువయినప్పుడు - అప్పులు పెరిగిపోయినప్పుడు అర్ధరాత్రుళ్ళులేచి మంచంనడుమెక్కి

విక్రయశాలలు : ఆంధ్రప్రదేశ్ : 21-7-802, హైకోర్టు ఎదుట, హైదరాబాద్-500 002.
కర్ణాటక : 2 బి.వి.కె. అయ్యంగార్ రోడ్, బెంగుళూర్.

కూర్చుని నిద్రపట్టడం లేదని బాధపడుతూండే వారు కొంత తీసి ఆనంద్ కూడా అలా ఆర్థి యిబ్బందుల్లో సతమతమవడం లేదుగదా!—

"నా మాటవిని అత్తగార్కి" అంటోంది అరవింద! తన ప్రస్తావన వచ్చేసరికి సత్యవతమ్మగార్కి కుతూహలం పెరిగింది! పాపం పిచ్చిపిల్ల రెండ్రోజుల్లో తనెళ్ళిపోతానంటే– ఏ చీరన్నా కొనిపెట్టమని అబ్బాయిని వేధిస్తోందేమో! పిచ్చిసన్నాసి! వాడిదగ్గర డబ్బు ఉందో లేదో! అవును ఓసారి ఏం జరిగిందంటే అత్తగారు యాత్రలుచేస్తూ మధ్యలో ఆయన ఉద్యోగంచేస్తున్న ఊళ్ళో ఆగారు. తెల్లారితే ఆవిడ తిరుగు ప్రయాణం. ఆవిడ చేతిలో ఓ పది రూపాయలు పెట్టాలంటే ఆ రోజుల్లో ఆయనకు పెగల్లేదు అప్పుడూ యిలాగే అర్ధరాత్రి మంచం నడిమెక్కి కూర్చుని తెల్లవారూ మేల్కొని నిద్రమానుకున్నారు. ఆ మర్నాడు ఆచార్యులుగారి దగ్గర అరవై రూపాయలు అప్పుతెచ్చి అమ్మకు యాభై రూపాయలయిచ్చి యింటికింద పది వాడారు. ఆచార్యులుగారి అప్పు వడ్డీతో సహా పందా అయికూర్చున్నాక చిన్న వెండికంచం అమ్మేసి అప్పుతీర్చారు. ఏమిటో ఆ పరిస్థితులు అలాటివి! దానికంతకూ ఒక్కటే కారణం! తమ తెలివి తక్కువ తనమే!

"అది కాదండీ ఆవిడచేతికి డబ్బిస్తే-ఆవిడ ఆ పిల్లల చేతిలోనూ యీ పిల్లలచేతిలోనూ పెట్టేస్తారు మీరెన్ని చెప్పిపంపినా చీరమాత్రం కొనుక్కోరు అందుకని"

"అబ్బబ్బ! నీ గోలనీదే! ఆవిడకు నచ్చే చీరలు యిక్కడ దొరకవు అందుకని ఓ రెండో మూడో వందలయిస్తే ఆవిడ యిష్టంవచ్చినవి కొనుక్కుంటుంది"

"మీరెన్నన్నా చెప్పండి! యివాళ మధ్యాహ్నమే పక్కింటి పార్వతమ్మగారితో చెప్పాను వెంకటగిరి చీరలు రెండు తెప్పించి పెట్టమని! ఆయనకు ఎరుగున్నవాళ్ళెవరో ఉన్నారుట రేపు సాయంత్రానికల్లా వస్తాయి అంటుకని-"

"నీ యిష్టం సొమ్మొకడిది సోకొకడిది-నాకేం పెత్తనం ఉంది యీ యింట్లో-అంతా నీదే!"

"సరేలెండి! యిప్పటికే రెండయింది యిక పడుకోండి! రేపొద్దున్న తీరిగ్గా దెప్పి పొడుదురుగాని" అంటూ అరవింద ముసుగెట్టుకు పడుకుంది! ఇకచేసేదిలేక ఆనంద్ కూడ కళ్ళు మూసుకున్నాడు

* * *

"అమ్మా! చిన్నబావ ఉత్తరం రాశాడమ్మా" అంటూ ఆ మర్నాడు ఆఫీసు నుంచి వస్తూ తల్లికి ఉత్తరం అందించాడు ఆనంద్.

సత్యవతమ్మగారు ఉత్తరం చదువుకుంటూ ఆమె కళ్లలో విజయగర్వం తొణికిసలాడింది

"ఏమిటమ్మా! బావ అలా రాస్తాడు? మీ అమ్మగారి షరతుకు మేమంతా అంగీకరించాము అని ఆమెకు చెప్పండి వెంటనే ఆవిడ్ని బయలుదేరి వచ్చేయమనండి చి॥సౌ॥ మీ చెల్లాయి కులాసాగానే తిరుగుతోంది పురిటికి అయిదారు రోజులకన్నా ఎక్కువ వ్యవధి ఉండదని డాక్టరు చెప్పింది.... ఏమిటి సంగతి? ఆ షరతేమిటి?" అంటూ నిలదీసి అడిగాడు ఆనంద్.

"ఏం లేదురా! చిన్నల్లుడుకూడ వాళ్ళమ్మా నాన్న మాటలువిని మాకు మల్లెనే ముందు చూపు కోల్పోతున్నాడు! చిన్నమ్మాయికి ఇది




సాయంత్రం పార్కులో బాబును కలుసుకోవాల్సి వుండి లలిత పార్కు-మెటర్నిటీ - సుపత్రి ఎదురుగా వుంది.

ఆఫీసు అవగానే బయలు దేరింది. పరధ్యానంగా నడుస్తూ దారి తప్పింది.

ఓ ముసలావిడ రోడ్డు మీద ఎదురయింది.

"ఏమండీ! మెటర్నిటీ హాస్పిటల్‌కు ఎలా వెళ్ళాలి?" అడిగింది.

లలితను చోద్యంగా చూస్తూ ఆవిడ– "కడుపుతో వెళ్ళాలమ్మా! ఆ మాత్రం తెలీదా...." అంది.

–బన్

నాల్గోకాన్పుకదా ఈసారి దగ్గర ఎవరూలేరు. నన్ను రమ్మనమని మరీ మరీ బ్రతిమాలుతున్నారు ఈ కాలం పరిస్థితులు తెలిసి కూడ ఇంకా అలా మూర్ఖంగా అతను వ్యవహరిస్తుంటే నేనా షరతు పెట్టక తప్పింది కాదురా" అంది సత్యవతమ్మగారు ఎంతో అనుభవం పొందిన దానిలా.

"ఏమిటమ్మా అది?" అమాయకంగానే అడిగాడు ఆనంద్.

"నట్టి ట్యూబ్ లైట్.... అన్నీ విడమర్చి చెప్పాలి" అంటూ గోడనున్న కేలండర్ తీసి చూపించింది అరవింద

కేలండర్ చూసిన ఆనంద్ ఒక్కసారిగా తల్లి చేతులు పట్టుకుని, "నిజంగా నామ్మా ఎంత మంచి నిర్ణయం చేశావు" అన్నాడు.

"అవున్నాయనా! పదిహేడేళ్ళనాడు నాతో చెప్పకుండా నీవా పని చేసినందుకు నీ మీద కోపగించుకొని వెళ్ళిపోయామేగాని, ఇప్పుడు అర్థమయింది నీవెంత ఆనందంగా ఉంటున్నావో- నీకు పెట్టిన పేరు సార్థకమయేట్లుగా!" అంది సత్యవతమ్మగారు

ఆ ఒక్కసారి తప్ప తల్లి మాటకెప్పుడూ ఎదురుచెప్పని ఆనంద్ ఆవిడ యిష్టప్రకారమే బస్సెక్కించి అరవిందతోసహా యింటికి చేరాడు

"ఆ ఒక్క షరతు ఎప్పుడో అయిపోయింది లేవోయ్" అంటూ ఆమెను గట్టిగా పొదివి పట్టుకున్నాడు. ✱

